తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
09 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 65
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా

- అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన
- కాగ్నిజెంట్,చార్లెస్ స్క్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం
- బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి
- డల్లాస్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం
- మహాత్ముడికి ఘనంగా నివాళులు




**తరంగాలు-హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. -మిగతా 2 లో




## జిఎస్టీ కుంభకోణంలో సిఐడి దూకుడు

**మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ తదితరులకు నోటీసులు**
**ఆరంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం**

**తరంగాలు-హైదరాబాద్,**

జిఎస్టీ కుంభకోణంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్‌టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు -మిగతా 2 లో



## వయనాడ్‌లో 417కు చేరిన మృతుల సంఖ్య

**శనివారం వరద ప్రాంతాల్లో ప్రధాని పర్యటన**

న్యూఢిల్లీ, ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళలో వయనాడ్ జిల్లా ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. అయినా వర్షభయం మాత్రం వున్నాడుతూనే ఉంది. ఈ క్రమంలో బాధిత ప్రజలను ఓదార్చి, విలయాన్ని నేరుగా చూడాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఆయన వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్కగ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 10వ తేదీన.. శనివారం -మిగతా 2 లో




## మేడిగడ్డ,సుంకిశాల పాపం బిఆర్ఎస్‌దే

**లోపభూయిష్టంగా ప్రాజెక్టుల నిర్మాణం**
**విద్యుత్ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష**
**నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశం**

**తరంగాలు-హైదరాబాద్,**

మేడిగడ్డ ప్రాజెక్టుతోపాటు సుంకిశాల పాపం కూడా గత భారాస పాలకులదే నని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని విమర్శించారు. నాసికరమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో భారాస హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందన్నారు. భారాస కాలం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆరోపించారు. కూలిపోయే గోడలు కట్టి.. మరొకరిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్‌శాఖ -మిగతా 2 లో


## బీజేపితో బంధమా..విలీనమా

**కేసీఆర్ అడుగులు హస్తిన వైపు పడేనా?**
**ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు,**
**బిఆర్ఎస్, బిజెపిల రాజకీయాలపై సర్వత్రా చర్చ**



**తరంగాలు-హైదరాబాద్,**

పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటుంబం భరించకోలేక పోతున్నది. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత జైలకు వెళ్లడం వంటి విషయాలు కెసిఆర్‌ను పుండులాగా సలుపుతున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది. ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి ం -మిగతా 2 లో




## తెలంగాణలో రెండురోజుల పాటు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**హైదరాబాద్,**

తెలంగాణలో రెండురోజుల పాటు అక్కడక్కడ పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు -మిగతా 2 లో




## మల్లారెడ్డి యూనివర్సిటీలో విద్యార్థి మృతి

**హైదరాబాద్,**

మేడ్చల్ జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న మల్లారెడ్డి యూనివర్సిటీలో అరుణ్ కుమార్ అనే 19 ఏళ్ల విద్యార్థి మృతి చెందాడు. బీఎస్సీ అగ్రికల్చర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. క్లాసులో స్పృహతప్పి పడిపోవడంతో అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే విద్యార్థి అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. -మిగతా 2 లో


## అమెరికాలో పెట్టుబడుల వేట

**సీఎం రేవంత్ చర్చలు ఫలవంతం**
**పలు కంపెనీలు పెట్టుబడులకు సిద్ధం**
**ఒప్పందాలన్నీ ఖచ్చితంగా తెలంగాణ అభివృద్ధి కోసమే**
**నిరాధార వార్తలపై ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ వివరణ**



**తరంగాలు-హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులన్నీ బోగస్ అంటూ ప్రచారం జరగడాన్ని ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తీవ్రంగా ఖండించారు. మొన్న, నిన్న చేసిన కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులన్నీ వాస్తవమే అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం -మిగతా 2 లో



## బంగ్లాలో కొనసాగుతున్న అనిశ్చితి

**భారత వీసా సెంటర్లు మూసివేత**

**ఢాకా,**

రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. శాంతి భద్రతలు ఇంకా అదుపులోకి రాలేదని సమాచారం. దీంతో అనేక మంది పౌరులు వీలైనంత త్వరగా దేశాన్ని వీడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై? ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి. ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చా÷-లంగ్÷స్ స్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధంతను ప్రకటించింది.

# జిఎస్టీ కుంభకోణంలో సిఐడి దూకుడు

(మొదటి తరువాయి)

సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ది చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది.

# వయనాడ్‌లో 417కు చేరిన మృతుల సంఖ్య

(మొదటి తరువాయి)

ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పునరావాస కేంద్రాలను సైతం ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శించనున్నారు. వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. పర్యటన అనంతరం ప్రధాని ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారన్నది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారి కోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ శనివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కేరళ బయల్దేరి వెళ్తారు. అక్కడ కన్నూర్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి కొండచరియలు విరిగిపడిన ప్రాంతానికి వెళ్లి అక్కడి పరిస్థితిని సమీక్షించనున్నారు. అనంతరం ప్రమాద బాధితుల్ని మోదీ పరామర్శించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడించాయి. కాగా, వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. పరిహారం పెంచాలని, సమగ్ర పునరావాస ప్యాకేజీని ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు లోక్‌సభలో కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ వయనాడ్ పర్యటకు ప్రాధాన్యత సంతరించుకుంది. గత నెల 30వ తేదీన భారీ వర్షాల కారణంగా వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో చూరాల్‌మాల్ పట్టణం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. సుమారు 417 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వందల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. వారంతా ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 10 వేల మందికిపైగా బాధితులు రిలీఫ్ సెంటర్లలో ఆశ్రయం పొందుతున్నారు.

# బిజెపితో బంధమా..విలీనమా..

(మొదటి తరువాయి)

చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. ఇందులో భాగంగా కేంద్రంతో సఖ్యతగా ఉంటూ కవితను విడిపంచుకోవడం...బిఆర్ఎస్ మద్దతను బిజెపికి తెలపడం. అయితే దీనివల్ల కేవలం కవిత మాత్రమే బయటకు రావచ్చు. కానీ అధికారం దక్కదు. అందుకే ఎన్‌డిఎలో చేరేందుకు స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు తన్నుకు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి. అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది. కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. కొన్ని కీలక సమావేశాలు ఉన్నప్పటికీ వారు ఢిల్లీలో మకాం వేశారు. వారు ఎవరితో సమావేశమయ్యారో ఎవరికీ తెలియదు. వీరి ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు.

# అమెరికాలో పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న మీటింగుల విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే మీటింగ్‌లు చేస్తున్నామని జయేష్ రంజన్ వీడియోలో స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సంస్థను నెలకొల్పేందుకు సిద్ధమైంది. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛా÷-లంగ్÷స్ స్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్.. ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్ ఆపిల్ పార్క్ వెళ్లనున్నారు. ఆపిల్ మ్యానిఫాక్చర్ టీమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ కానున్నారు. ట్రినేట్ కంపెనీ సీఈఓతో చర్చించనున్నారు.

# తెలంగాణలో రెండురోజుల పాటు తేలికపాటి వర్షాలు

(మొదటి తరువాయి)

కురుస్తాయని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. మెదక్, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మంలో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారంలో 13.6 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది. సదాశివునిపల్లిలో 8.6లో, సత్తుపల్లిలో 7 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# బంగ్లాలో కొనసాగుతున్న అనిశ్చితి

(మొదటి తరువాయి)

ఇప్పటికే వేలాదిమంది భారత సరిహద్దులకు చేరిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ బంగ్లాలోని భారత దౌత్యాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వీసా దరఖాస్తు కేంద్రాలను నిరవధికంగా మూసివేశారు.

ఈమేరకు భారత వీసా కోసం దరఖాస్తు చేసుకునే ఆన్‌లైన్ పోర్టల్‌లో సందేశం పెట్టారు. 'బంగ్లాదేశ్ వ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తు సెంటర్లను తదుపరి నోటీసులిచ్చేంతవరకు మూసివేస్తున్నాం. అస్థిర పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. తదుపరి దరఖాస్తు తేదీపై ఎస్ఎంఎస్ ద్వారా సమాచారమిస్తాం' అని అందులో వెల్లడించారు. అనిశ్చితి నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని భారత హైకమిషన్, కాన్సులేట్‌లో పనిచేసే అత్యవసర విధుల్లో లేని సిబ్బంది, వాటి కుటుంబాలను ఇప్పటికే దిల్లీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే, దౌత్యవేత్తలు మాత్రం బంగ్లాలోనే ఉంటారని, దౌత్య కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే తాజాగా వీసా సెంటర్లను మూసివేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌కు ఢాకాలో హైకమిషన్‌తో పాటు చిట్టగాంగ్, రాజ్‌షాహీ, ఖుల్నా, సిల్‌హెట్ నగరాల్లో కాన్సులేట్లు ఉన్నాయి. ఇదిలాఉండగా.. బంగ్లాలో ఉద్రిక్తతల దృష్ట్యా ఒడిశా తీరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. 480 కిలోమీటర్ల తీర ప్రాంతంలో పటిష్ట నిఘాను ఏర్పాటుచేశారు. చిన్న బోట్లతో బంగ్లాదేశీయులు అక్రమంగా ప్రవేశించే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందుజాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అల్లర్ల సమయంలో కొందరు నేరస్థులు బంగ్లా జైళ్ల నుంచి బయటకు వచ్చినట్లు ఒడిశా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది.ల

# మల్లారెడ్డి యూనివర్సిటీలో విద్యార్థి మృతి

(మొదటి తరువాయి)

అంబులెన్స్ ఆలస్యంగా రావడంతోనే విద్యార్థి మృతి చెందాడంటూ విద్యార్థుల ఆందోళన చేపట్టారు.

## మేడిగడ్డ,సుంకిశాల
# పాపం బిఆర్ఎస్‌దే



(మొదటి తరువాయి)

ఉన్నతాధికారులతో భట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టలేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజైన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని...దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. 2021లో మొదలు 2023 జూలైలో సుంకిశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాపాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ్గ÷ర్ అయ్యారు. పాపాలను భరించలేక ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పదోన్నతులపై ఉద్యోగులతో చర్చిస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

**-రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేపట్టాలి**
**-సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు అభినందనీయం**
**-తెలంగాణ మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించి, అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో పెడమర్తి రవి మాట్లాడుతూ...సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెల్లడించి దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని, ఆ అధికారం రాష్ట్రాలకే ఉందని ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ 7 శాతం రిజర్వేషన్ల కోసమేనా... 30 ఏళ్ల ఉద్యమం చేసింది.? దీని ప్రకారం కేవలం మాదిగలకు 6, 7 శాతం కోసమే ఉద్యమం చేస్తే దానికి అర్థంలేదని, తెలంగాణ మాదిగల చిరకాల డిమాండ్ 12 శాతాన్ని అమలు చేయాలన్నారు. సెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరగా ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు విద్య, ఉద్యోగ, ఉపాధిలలో 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. పంజాబ్ రాష్ట్రం వేసిన పిటీషన్ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అన్న మాన్యవార్ కాన్సిరాం ప్రకారం మాదిగలకు సరైన కోట దక్కేందుకు చేసే పోరాటానికి సిద్ధం అవుతున్నామని అందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 11న హైదరాబాదులో జగజ్జీవన్ రామ్ భవనంలో జరిగే "మాదిగ సంఘాల సదస్సును" జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగల రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి వినాయకరావు(ధీరన్), మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మట్టె గురుమూర్తి, సీనియర్ నాయకులు చారీ శ్రీరామ్, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు నెమలి కిషోర్,సీనియర్ నాయకులు సిద్ధార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్, సీనియర్ నాయకులు వేల్పుల మురళి, మహిళా నాయకురాలు మందా ఉషా, మట్టె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్లలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం




**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం వెన్నెలగడ్డ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మొక్కలు నాటిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి. కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహా, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఏ.ఎం.ఓ.ఎచ్. భార్గవ్ నారాయణ,జె.రాజు, రాజు,రాజు, అరవింద్, సతీష్, ఎశ్వంత్, వెంకు, ఝాన్సీ, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,సాయిలు, ప్రభాకర్ రెడ్డి,చక్రి,కూన మహేష్ గౌడ్,అంజయ్య, వీరేశం,నాగదీప్ గౌడ్,బాబీ నీలా, మాధురి,మహేష్, ఈశ్వర్,మూర్తి,శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో బదిలీలు అనివార్యం

**-ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**



**తరంగాలు న్యూస్ తొర్రూర్**
మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ సీఐ గా విధులు నిర్వహించి బదిలీ పై ఖమ్మం కమీషనరేట్ పరిధిలో కూసుమంచి సీఐ వెళ్తున్న సీఐ సంజీవ ని మరియు తొర్రుర్ ఎస్.ఐ గా విధులు నిర్వహించి బదిలీ పై కూసుమంచి ఎస్.ఐ గా వెళ్తున్న ఎస్.ఐ జగదీష్ లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శావులతో సన్మానించిన మేమేంటో అందచేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**తరంగాలు/హన్మకొండ /ప్రతినిది :** కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి.ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్ కు పాల్పడుతున్నట్లుగగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.

## జీడిమెట్ల స్వచ్ఛధనం - పచ్ఛధనం కార్యక్రమంలో కోలన్ హన్మంత్ రెడ్డి



**తరంగాలు కుత్బుల్లాపూర్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ నర్సింలు ,ఏ ఎమ్ ఓ హెచ్ భార్గవ్, ప్రజాప్రతినిధులతో కలిసి 132 డివిజన్ జీడిమెట్ల విలేజ్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని,మొక్కలు నాటడం వల్ల సమాజానికి చాలా ఉపయోగమని, విద్యార్థులు విధిగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని తెలిపారు.మొక్కలు నాటడం వల్ల మన పరిసరాలు పచ్ఛధనంతో నిండి ఉంటాయని అదే విధంగా మన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని మన చుట్టు ప్రక్కన పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛ ధనంతో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, కమ్మరి సంతోష్ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలప్ప, రంగయ్య, పెంటయ్య, పుల్లం రాజు, నర్సింగ్ రావు, బీజే కిరణ్, లక్ష్మి, పద్మాలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి గ్రామస్తుల అండ

**-మానవత్వం చాటుకున్న పడమటి గూడెం గ్రామస్తులు**



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**
నర్సింహులపేట మండలం పడమటి గూడెం గ్రామంలోని కడు పేదరికంలో ఉన్నా రెక్క ఆడితే కానీ డొక్కా అడని కుటుంబం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బాధ వెంకన్న(57)లచ్చమ్మ(55) దంపతులు ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యారు. దీనిని గుర్తించిన గ్రామంలోని కొంతమంది యువకులు గ్రామస్తులకు విషయాన్ని వివరించారు. గత ఆరు నెలలుగా పూర్తిగా భార్యాభర్తల కిడ్నీలు ఫెయిల్ అయి డయాలసిస్ చికిత్స జరుగుతున్నది. వారి దగ్గర ఉన్న డబ్బులు మొత్తం పెట్టి చికిత్స చేయించుకున్నారు. కనీసం ప్రస్తుతం నిత్యవసర వస్తువులు మరియు మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్తులు చల్లించిపోయారు. ప్రతి నెల హాస్పిటల్ చుట్టూ తిరగడానికి డబ్బులు లేకపోవడంతో చేసేదేమీ లేక ఇంటి దగ్గరే ఉంటున్నారు.వీరికి ఇద్దరు కూతుర్లు కాగా కుమారులు ఎవరు లేకపోవడం కూతుర్లకు వివాహం కాగా ఇద్దరు అల్లుళ్ళు అనారోగ్య కారణాల రీత్యా ఇద్దరు మరణించడం జరిగింది. పెద్ద కూతురుకు ఇద్దరు కుమారులు చిన్న కూతురుకు ఇద్దరు కుమార్తెలు అందరూ చిన్న పిల్లలు ఇటు కనీసం ఉండడానికి ఇల్లు లేక వర్షం వస్తే కురుస్తున్న ఇంట్లో ఇబ్బందులు పడుకుంటూ పోషణ సాగిస్తున్నారు. చికిత్స నిమిత్తం అత్యవసరంగా గ్రామస్తుల ఏకమై యువకులు వివిధ రాజకీయ సంఘాల నేతలు కలిసి 35వేల రూపాయలు నగదు జమ చేసి హాస్పటల్ ఖర్చు నిమిత్తం వారికి గురువారం ఇవ్వడం జరిగింది. ఇంకా ఎవరైనా దయామనులైన వారు కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి ఒక్కరికి వారు కులికి వెళ్లి పనిచేసి అందరి దగ్గర పేరుపొందారు. అటువంటివారు మంచానికే పరిమితం కావడంతో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు.

## రోడ్లన్నీ బురదమయం

**-బురద రోడ్లపై నడిచేదేలా**
**-మంత్రి చొరవ చూపాల**



**తరంగాలు/ఖమ్మంజిల్లా బ్యూరోఖమ్మం కూసుమంచి :**
ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా, కాలనీల్లో ఉన్న రోడ్ల దుస్థితి మారడం లేదు.రోడ్లపై నడవాలంటే నరకయాతన,కాలు భయట పెట్టడానికి కూడా అవకాశం లేకుండా పూర్తిగా రోడ్లు బురదమయ్యం అయినాయి.కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు లేక దారులు అధ్వానంగా తయారయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా సీసీ రోడ్ల కోసం అర్జీలు పెడుతూనే ఉన్న ఫలితం మాత్రం శూన్యం. సీసీ రోడ్ల మంజూరు చేయాలని గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విన్నవించుకున్న గత పది సంవత్సరాల్లో కేవలం 4 ,5 సీసీ రోడ్లు మాత్రమే వచ్చాయి. దీంతో సీసీ రోడ్లు లేక బురద రొడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చిందంటే పాదాచారులు ,వాహనదారులు ,బడికి వెళ్ళే చిన్న పిల్లలు బురదలోనే ఇబ్బందులు పడుతూ వెళ్ళాల్సిన పరిస్థితి . బురద వలన వాహనదారులు వాహనంపై నుండి పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి..ప్రతి సంవత్సరం తురక గూడెం గ్రామానికి సీసీ రోడ్ల మంజూరులో ఎప్పుడు అన్యాయం జరుగుతూనే ఉంది.. పాలకుల చిన్న చూపు గ్రామ అభివృద్ధిని దూరం చేస్తుంది.. ఒకనాటి ఆదర్శ గ్రామం నేడు బురదతో కొట్టిమిట్టులాడుతుంది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలి గత పాలకులు సీసీ రోడ్ల కోసం సరైన నిధులు కేటాయించకపోవడంతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాకా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో తురకగూడెం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపమని ఆదేశాలు ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తురక గూడెం గ్రామంపై ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలోని మట్టి రోడ్లకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.. ఇప్పటికే గ్రామంలో అవసరైమైన సీసీ రోడ్ల కోసం ప్రతిపాదనలు గ్రామ కాంగ్రెస్ నాయకులు అధికారులకు ఇవ్వడం జరిగింది.. త్వరగా సీసీ రోడ్లు మంజూరు చేయాలని బురదతో యాతన పడుతున్న గ్రామస్తుల కష్టాలు తీర్చాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ కోరుతున్నారు.

## కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లో గురువారం ఉప్పల హరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన కేరళ ఆయుర్వేదిక్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంప్రదాయ వైద్య చికిత్సలలో అతి పురాతనమైనది ఆయుర్వేదం అని అన్నారు. ఆయుర్వేదిక్ విధానాలలో కొన్ని రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నదీం రాయ్, ఎల్లా గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, సమ్మయ్య నేత, కుంటి మల్లేష్, కాలే నాగేష్, కాలే గణేష్, కుంట వేణు, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ‘స్వచ్ఛదనం-పచ్చదనం’ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి, జీడిమెట్ల డివిజన్, బీరప్ప నగర్ కాలనిలో డిప్యూటీ కమిషనర్ నర్సింహా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని బీరప్ప నగర్ కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని పచ్చదనాన్ని కాపాడాలని అన్నారు. కాలనీల్లో దోమల సమస్య లేకుండా చూడాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహా హెల్త్ ఆఫీసర్ డా. భార్గవ్ నారాయణ, కుత్బుల్లాపూర్ ఏ –బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ , బీరప్ప నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియషన్ అధ్యక్షులు క్రిష్ణా రెడ్డి , తిరుపతి, సంతోష్, వెంకటేష్, శ్రీనివాస్ రాజు, మంగయ్య, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సి ఐ టి యు









**-సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న**
**-గ్రామపంచాయతీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు సుధాకర్**

**తరంగాలు న్యూస్ -మహబూబాబాద్**
గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మహబూబాబాద్ మండల కేంద్రంలో నిరాహార దీక్ష ఎంపీడీవో ఆఫీస్ దగ్గర చేయడం జరిగింది ఈ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కుమ్మరి కుంట్ల నాగన్న సుధాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను తక్కువ వేతనం ఇచ్చి జరుగుతా ఉన్నది ఒక కుటుంబం బతకాలంటే సాక్షాత్ సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జీవో నెంబర్ 51 ని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రతి కార్మికుడికి 10 లక్షల రూపాయలు చేయాలని కార్మికుడు చనిపోతే మట్టి ఖర్చుల కింద కనీసం 30 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రమాదంలో కార్మికులకు 10 లక్షల వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున సమీకరించి వారు హెచ్చరించారు అనంతరం ఎంపీడీవో గారికి మెమోరం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్ల మాస వీరన్న సుమన్ మలుసూరు శబరి ఆసిఫ్ రవి ఐలయ్య మంగమ్మ ఎండి అలీ శ్రీరామ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం ప్రతి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం

**-ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 341 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోని ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాకూడదని మెట్టినింట గౌరవాన్ని పొందాలనే ఆలోచనతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో నా భూతో... నా భవిష్యత్.... అనే విధంగా ప్రవేశపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాలని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అబ్దుల్ రహమాన్ ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ రావు, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, ఆర్.ఐ లు రజనీకాంత్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కూసుమంచి మండలంలో ప్రాథమిక పాఠశాలలోఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే పలు గ్రామ పంచాయితీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన గురువారం మండలంలోని తురకగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభకు ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి ముచ్చటపడి పిల్లలను అభినందించారు. అనంతరం కిష్టాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి ,విద్యార్థులతో కలిసి క్రింద కూర్చొని మధ్యాహ్నం భోజనం చేశాడు.. విద్యార్దులకు అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యతతో అందించాలని సూచించారు.మరోసారి వచ్చి మధ్యాహ్నం భోజనం చేస్తానని అప్పుడు మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మౌనిక,మాధవి,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ఎలాంటి షరతులు లేకుండా రైతుల రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో జరిగిన రైతు సంఘం మండల ముఖ్యుల సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేటికీ 40 శాతం లోపు రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన షరుతులను ఎత్తేసి రుణమాఫీకి కావలసిన 31 వేల కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదలచేయాలని అన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు సంవత్సరానికి 15వేల రూపాయలు రైతు భరోసా కింద వేస్తానని చెప్పినట్లుగా వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక రబీ సీజన్లో వేయాల్సిన రైతు భరోసా డబ్బులను వేయలేదన్నారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభమై మధ్యలోకి వచ్చిందన్నారు. ఈ రెండు సీజన్ల డబ్బులను రైతుల ఖాతాల్లో త్వరితగతిన జమ చేయాలని అన్నారు. ఇట్టి సమావేశానికి నాయిని కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా వృత్తిదారుల మండల కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల నాయకులు నాయిని రాంరెడ్డి, నాయిని యాదిరెడ్డి, గున బోయిన స్వామి, జినుకల బిక్షం, ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# “స్వచ్ఛదనం పచ్చదనం” లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి







**-ఎంపీడీవో పి.కరుణాకర్ రావు**

**తరంగలు/అడవిదేవులపల్లి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 5వ తేది నుండి 9వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మండల ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. 4 వ రోజు (గురువారం) అడవిదేవులపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఏఎన్ఎం లు , ఆషా వర్కర్ల తో హెల్త్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో పి.కరుణాకర్ రావు , ఎంపీ ఓ, మోసిన్ బిన్ అహ్మద్, మెడికల్ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆడవిదేవులపల్లి గ్రామ పరిధిలో నీరు నిల్వ ఉండే లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడవీదేవులపల్లి నందు పర్యటించి రోగుల వివరాలతో పాటు ఓపిని పరిశీలించారు. అదేవిధంగా మొల్కచర్ల మండల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు స్వచదనం – పచ్చదనం, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తిగత పరిశుభ్రం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవ రావు సమక్షంలో మొక్కలు నాటి బంగారికుంట తండ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం మరియు ఉపయోగాలు ప్రజలకు వివరించారు.అదేవిధంగా బాల్నేపల్లి సందర్శించి వర్తక వ్యాపారులకు సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.కరుణాకర్ రావు , ఎంపీ ఓ మోసిన్ బిన్ అహ్మద్, మెడికల్ అధికారి రామాంజనేయులు,ఏపీవో సూర నాయక్ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడండి

-సీఎం సభకు ముస్తాబు చేయండి
-ఇందిరమ్మ ఇళ్లకు స్థలాలు చూడండి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం నియోజకవర్గం లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాకు వచ్చిన హౌసింగ్ కమిషనర్, స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ ముజుమిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలు మర్యాపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను సంరక్షించడంతో పాటు ప్రభుత్వా ప్రజా అవసర కోసం వినియోగించాలని కోరినారు. ఈ క్రమంలో ఖమ్మం నగరంతో పాటు రఘునాధపాలెం మండలంలోని ప్రభుత్వ భూములను సైతం అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. వీటికి సంబంధించిన వాటికి ఫెన్సింగ్ వేసి బందోబస్తు చేయాలన్నారు. గోళ్లపాడు ఛానెల్ పెండింగ్ పనులు నాణ్యత ప్రకారం పూర్తి చేయాలన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్కును ఏకో టూరిజియం పార్కుగా చేయాలన్నారు.అదేవిధంగా పార్క్ వెళ్లే రహదారి డబల్ రోడ్డు గా పనులు చేపట్టాలన్నారు.జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో ఖమ్మం నగరాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దాలన్నారు నగరంలోని ప్రధాన ప్రాంతాలు డివైడర్ల లో మొక్కలు వేయడంతో పాటు అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఖమ్మంలో మరో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సైతం చూడాలని ఆదేశించారు. స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
గ్రామ పంచాయితి వర్కర్స్ సమ్మెకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి ఆత్మకూరు(ఎం)మండల శాఖ గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మెకు మద్దతుగా మండల పార్టీ అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్ మాట్లాడుతూ వారికి కనీస వేతనం ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి ఇఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి, కారోబార్లను అసిస్టెంట్ కార్యదర్శులుగా నియమించాలి, దాహన సంస్కారాలకు కనీసం 30 వేల రూపాయలు ఇవ్వాలని, వారికి ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కల్పించాలని,వారి కోరికలు నెరవేరేవరకు వారికి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, బీజేవైఎం మండల అధ్యక్షులు పైల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, బీజేవైఎం నాయకులు బండారు సాయి, బీజేవైఎం మండల అధికార ప్రతినిధి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరె యాదగిరి గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించిన సుదగాని హరిశంకర్ గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో బుధవారం రాత్రి మృతిచెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు,ఆత్మీయులు ఆరె యాదగిరి గౌడ్(గుండ్లపల్లికి చెందిన)పార్థివ దేహానికి పూలమాల వేసి నివాలర్పించి, ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి, నాయకులు, ఆత్మీయలతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.

# గుర్రం మల్లేష్ కి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ ప్రధానం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
గ్రామీణ వైద్యునిగా నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మరియు తన కలం బలంతో వార్త కథనాలు రాస్తూ ప్రజలను , యువతను చైతన్య పరుస్తున్న ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక విలేకరి గుర్రం మల్లేష్ కి ఉత్తమ జర్నలిస్ట్ గా అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు . వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్ కి ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి ప్రసన్న , ఎస్ జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామ శ్రీధర్ , సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని త్యాగరాయ కళ భవనం చిక్కడ పల్లిలో వేదిక మీద ఆసీనులైన అధిరథ మహారథుల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు . ఈ సందర్భంగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డ్ ప్రదానం చేసిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి ప్రసన్న , ఎస్ జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామ శ్రీధర్ , పంజాల వెంకట్ గౌడ్ , మహిళా అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న , హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ , తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ , ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య , ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ అవార్డ్ రావడం వలన నాకు బాధ్యత మరింత పెరిగిందని అవార్డ్ ప్రదానం చేసిన వారికి జీవిత కాలం రుణపడి ఉంటానని అన్నారు . సామాన్యుడికి అండగా ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు నిరంతరం పనిచేస్తుంది అని సామాన్యుడి కష్టాలను మరియు వారికి జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న తరుణంలో వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి ఈ అవార్డ్ ప్రధానం చేశారని తెలిపారు . ఈ అవార్డుని నేను పని చేస్తున్న ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక యాజమాన్యానికి , సంస్థలో పనిచేస్తున్న పాత్రికేయ బృందానికి , సిబ్బందికి అంకితం చేస్తున్న అని అన్నారు . ఈ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంగా గుర్రం మల్లేష్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా , టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ జిల్లా నాయకులు దేవిరెడ్డి సత్తిరెడ్డి , మసనం సిద్దయ్య , వెంకటేష్ చారి , గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ , టీ జే యూ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , మాతంగి శివ , నోముల మల్లేష్ గౌడ్ , నోముల క్రాంతి గౌడ్ తదితరులు ఉన్నారు .

## మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలుకుదాం



**తరంగాలు కుత్బుల్లాపూర్**
ఢిల్లీ నుండి హైదరాబాద్ కు ఆగస్టు 13 వస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాట రథ సారధి మంద కృష్ణ మాదిగ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఘనంగా స్వాగత కార్యక్రమం నిర్వహించాలని గురువారం మేడ్చల్ జిల్లా సన్నాహక సమాశం సూరారం అంబేద్కర్ భవనంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ...ఎస్సి వర్గీకరణ కోసం ముప్పై ఏళ్లుగా పోరాటం చేసి మాదిగ జాతి చిరకాల లక్ష్యమైన వర్గీకరణను సాధించిన సందర్భగా ఘనంగా స్వాగత తెలియజేయాలనీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా కేశపాగ రాంచందర్ మాదిగ నిర్వహించారు.ఎంఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, మేకల నగేష్ మాదిగ, బూరు రవి మాదిగ, డప్పు రామస్వామి మాదిగ,ఎర్రోళ్ల బాబు మాదిగ,తోకల చిరంజీవి మాదిగ, ముక్కెర్ల లాలయ్య మాదిగ, కోలేపాక వెంకట్, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, జోగు వెంకట్,రసమళ్ళ యాదగిరి, సలోమి, బచ్చలి కూర స్వామి,వల్లూరు బాబు మాదిగ, పి గణేష్, పి నరేష్,దూలపల్లి శ్రావణ్ మాదిగ, ఎర్రోళ్ల నర్సింగ్,దీపు మాదిగ,అనిల్ మాదిగ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర జాతీయ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ అధికారులు



**తరంగాలు/హన్మకొండ/ప్రతినిధి :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా ధర్మసాగర్, స్టేషన్ ఘన్ పూర్, పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వేణుతో పాటు ఐటీ కోర్ విభాగం ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ తో పాటు పర్వతగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా విధుల్లో చేరిన ప్రవీణ్ లు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ పట్ల ప్రజలకు గౌరవం పెంచే విధంగా, నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులలకు సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనమహోత్సవ కార్యక్రమం

-మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం ఎంపీడీఓ రాములు నాయక్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గురువారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పచ్చదనం -స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం,ఎంపీడీఓ రాములు నాయక్ పాల్గొని ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు.అనంతరం గ్రామంలో పచ్చదనం - స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ పనులను పరిశీలించి ఫిట్టింగ్ ప్లాంటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ,సిహెచ్ఓ కరుణాకర్, హెల్త్ సూపర్వైజర్ సాంబులమ్మ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఉపాధి హామీ ఏపీఓ బొడిగ రమేష్, టి ఏ యాదిరెడ్డి , గ్రామ పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాకార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**తరంగాలు/ పాలేరు ఆర్సీ :-** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ బీట్ పరిధిలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతారని తెలిపారు. అనంతరం అశోక్ నగర్ కాలనీలో సైడ్ డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత పాల్వంచలో సింథటిక్ టెన్నిస్ కోర్టును, ఐడీఓసీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. 11:45 నిమిషాలకు ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలంలో సీతారామ ప్రాజెక్ట్ 18ఎల్ కాల్వను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత ఖమ్మం రూరల్ మండలంలోని టీఎన్జీఓస్ కాలనీలో చర్చిని ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# నాగార్జునసాగర్ కింద రెండు పంటలు పండించుకోవడానికి నీరు కొదువలేదు

### -మంత్రి పొంగులేటి

**తరంగాలు / పాలేరు ఆర్శి :-** శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో రెండు పంటలు పండించుకోవడానికి, రెండు కాల్వలకు పుష్కలంగా, కావాల్సిన నీరు ఉన్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్ కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 2.75 లక్షల ఆయకట్టు, 37 మండలాల పరిధిలో ఉందన్నారు. తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ లో 1.25 లక్షల ఎకరాల ఆయకట్టు వుందని తెలిపారు.గోదావరి పరివాహక ప్రాంత నీటిని దూరదృష్టితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో కృష్ణ బేసిన్ లో నీటికి సమస్యలు వస్తే, సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని సాగుకు ఇవ్వనున్నట్లు అన్నారు.రూ 80 కోట్ల వ్యయంతో ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టినట్లు, ఆగస్టు 15 కల్లా పనులు పూర్తి చేసుకొని, నీటిని విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జున సాగర్ లకు నీరు రాకపోతే, ప్రత్యామ్నాయంగా ఏన్కూరు లింక్ కెనాల్ తో గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దీనితో సుమారు 1.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వందలాది మైనర్ ఇర్రిగేషన్ వనరులు, లంకాసాగర్ లకు నీరు అందుతుందని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని దీన్ని చేపట్టినట్లు అన్నారు. ఈనెల 15 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంభించుకోబోతున్నామన్నారు. దేవుళ్ళు దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చిందని మంత్రి తెలిపారు. రైతును రాజు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందించబోతున్నామని అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు, పంటలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు, సన్న వడ్లకు రూ. 500 ల బోనస్ అందించనున్నట్లు అన్నారు. అనంతరం మంత్రి పాలేరు మినీ హైడల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పనిచేయకపోవడంపై కారణాలు అడిగారు. నీరు విడుదల అయ్యే సందర్భంలోగా కేంద్రంలో మరమ్మత్తులు ఉంటే పూర్తిచేసుకొని, ఉత్పత్తికి సిద్ధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మినీ హైడల్ కేంద్రానికి సంబంధించి వివరాలతో సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ వెంకటేశ్వర రావు, హైడల్ స్టేషన్ ఏడిఇ పద్మజ, ఏఇ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### -కల్లూరి మల్లేశం సిఐటియుజిల్లా కార్యదర్శి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనం జిఓ నంబర్ 60 ప్రకారం 18 వేలు ఇవ్వాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఒక్క రోజు సమ్మె పిలుపులో భాగంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తాతల కాలం నుండి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నప్పటికీ నేటికి ప్రభుత్వ గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులగా రెగ్యులర్ చేయలేదని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం సమస్యల పరిష్కారం కోసం 34 రోజులు చేసిన సమ్మె చేసిన సందర్భగా , ఎన్నికల మేనిఫెస్టోలో సైతం రేవంత్ రెడ్డి గ్రామపంఛాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ,ఇచ్చిన వాగ్దానాలని అమలు చేయాలని ,సమ్మె కాలపు వేతనం నేటికి ఇవ్వలేదని సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని , విధినిర్వహణలో చనిపోయిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమానికి సిపియం మండల కార్యదర్శి వేముల భిక్షం , సిపిఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు ప్రజాసంఘాల నాయకులు మద్దత్తుతెలియజేసి మాట్లాడారు.ఈ కార్యక్రంలో గ్రామ పంచాయితీ యూనియన్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు కూరెళ్ళ కిష్టయ్య , ఇంద్రపెల్లి జ్ఞానేశ్వర్ , మండల గౌరవాధ్యక్షులు నోముల స్వామి , ఉపాధ్యక్షులు శ్రీను ,కోశాధికారి సుదగాని రమేష్ ,సహాయకార్యదర్శి కూరెళ్ళ సైదులు ,నాయకులు కవిత ,నర్సిరెడ్డి , తాల్లపల్లి నరసింహ ,చారి తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల సమీక్షా సమావేశం





**తరంగలు/అడవిదేవులపల్లి:** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-బి ఎల్ ఆర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న చెరువుల మరమ్మత్తు పనులు వాటికి అయ్యే ఖర్చులపై ఎస్టిమేషన్ వేయించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అమనగళ్ళు నల్ల చెరువు, మిర్యాలగూడ పట్టణంలోని పందిర్లపల్లి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువును పూర్తిగా మరమత్తులు చేయాలని పట్టణ ప్రజలకు అది చాలా బాగా ఉపయోగపడుతుంది అని అన్నారు.దానికి అయ్యే ఖర్చుపై పూర్తి వివరాలు అందిస్తే ఇరిగేషన్ మంత్రి కి తెలియజేసి పూర్తి చేయిస్తానని అన్నారు.అనంతరం అధికారులతో కలసి అడవీదేవులపల్లి మండలోని ధున్నపోతుల గండి ప్రాజెక్టుపై రివ్యూ నిర్వహించేందుకు 11వ తేది (ఆదివారం)ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వస్తుండడంతో ఇరిగేషన్ అధికారులు, పోలీస్ అధికారులతో కలసి ఎమ్మెల్యే ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎంపీడీఓ కు వినతిపత్రం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సోమవారం ఎంపీడిఓ కు పంచాయతీ కార్మికులు మండలం అధ్యక్షులు కిష్టయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబార్ బిల్ కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు టుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాల న్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానం రద్దుచేసి పాత విధానం కొనసాగించి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకులు నోముల స్వామి,మేడి యాదయ్య, కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, యాదమ్మ, అంజయ్య తదితరులు వినతి పత్రం అంద జేసిన వారిలో ఉన్నారు.

## గజ స్థంభం ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఖప్రాయపల్లి గ్రామంలో గురువారం రోజు శ్రీ శివ ఆంజనేయస్వామి గజ స్థంభం ఆవిష్కరణ కార్యాక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. వీరితోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ సంఘాలను బలపరిచి రైతులను ఆదుకోండి

### -ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



రైతు సంక్షేమ సంఘాలను బలపరిచి రైతులను ఆదుకోవాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.గురువారం పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ రైతు సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమాల మీద పలు సూచనలు చేయడం జరిగింది. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంఘాలను బలపరిచి రైతులను ఆదుకున్న తీరునీ. రైతు సంక్షేమాల గురించి వివరంగా వివరించి. దేశానికి వెన్నుముక అయినా రైతులను వారి సంక్షేమ సంఘాలను ఆదుకోవాల్సిందిగా కోరుతూ బడ్జెట్లో నిధులు కేటాయించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు .

## అంగన్వాడి చిన్నారులకు పలకలు అందజేసిన కాసుల భాస్కర్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు పలకలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాట విజయలక్ష్మి,7వవార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ చాగంటి లావణ్య,కృష్ణ ,టీచర్ పుష్పలత, చింతల సరిత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు





**-అంతటా అన్నదానాలు,పండ్ల పంపిణి**
**-పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గురువారం రోజున భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ అధ్యక్షులు ఎ వి కిరణ్ ఆధ్వర్యంలో - ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని రాజకీయంగా మరింత ముందుకు సాగాలని రానున్న కాలంలో మంచి పదవులు అధిరోహించాలని కోరారు. అలాగే శీనన్న అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రిలో యువజన విభాగం ఆధ్వర్యంలో పేషెంట్స్ కు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ అలాగే రాయగిరి అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, టౌన్ ప్రెసిడెంట్, ఏవి కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ వైఎస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ అతీకం లక్ష్మీనారాయణ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్, సిలివేరు యేసు, కస్తూరి పాండు, సత్యనారాయణ గౌడ్, పోలా ప్రవీణ్ కుమార్ గౌడ్, సిలివేరు మధు, జనగాం మహేష్, బత్కా అశోక్, పల్లె పాటి రవికుమార్ ( కొండల్), బాల మల్లేష్, జీన్న నరసింహ, సుభాష్, బొట్టు మల్లేష్, మాకోల శివకుమార్, శ్రీరామ్ శరత్, నీలం భరత్, బిట్కు బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఇరువురి మృతదేహాలకి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో కొమ్ము సంజీవ్ గుండెపోటుతో మరణించడంతో అతడి మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం గుండ్లపల్లికి చెందిన సీనియర్ నాయకుడు ఆరే యాదగిరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం 4వ రోజు కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహనా ఉండాలానీ అలాగే పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించుకోవాలని త్రాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు గ్రామంలో ర్యాలీ ద్వారా ప్రజలలో అవగాహన కలిపించారు. నీటి నీల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అదేవిధంగా గ్రామంలో సీజనల్ వ్యాధుల గురించి ఆశ వర్కర్ అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో పర్యటించి తమ ఇంటిచుట్టు పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలనీ పంచాయతీ కార్యదర్శి వెల్మినేటి శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏఫ్ఏ నర్రాముల ధనమ్మ , విబీకే సునీత, ఆశాకార్యకర్త బెజ్జంకి రేణుక, అంగన్వాడి టీచర్ బి అలివేలు, గ్రామస్తులు తదితరులు పాలొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం పై స్కూల్ పిల్లలకు అవగాహన




**పినపాక/తరంగాలు**



పినపాక మండలం గోపాలరావుపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు విద్యార్థులకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం పై ఆరోగ్య మరియు పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత , టైఫాయిడ్ ,మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల సంక్రమణ, మొక్కల పెంపకం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.గ్రామంలోని బురదమడుగులను గుర్తించి దోమల లార్వాను, ప్యూపాను తినే గాంబూసియా చేపలను వదిలారు. ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ ఆఫీసర్ అరుణ్ బాబు, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఏఎన్ఎం అరుణ ,స్థానిక పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రవి, ఆశా కార్యకర్తలు చంద్రకళ, లావణ్య అంగన్వాడి టీచర్లు స్వరూప, శారద , పంచాయతీ సిబ్బంది వల్లెపు సంపత్, ఊడుగుల వెంకటేశ్వర్లు, కోరం కృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



**ఖానాపురం / తరంగాలు:**
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఒక్కరోజు సమ్మెలో భాగంగా ఖానాపురం మండల గ్రామ పంచాయితీ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఖానాపురం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులతో కలసి ధర్నా చేపట్టారు.అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో భారతికి అందజేశారు.అనంతరం ఈ సందర్భంగా ఆ సంఘం మండల నాయకులు మాట్లాడుతూ...గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ ని సహాయ కార్యదర్శులుగా నియమించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అవి బ్యాంకు ద్వారనే ఇవ్వాలని పిఎఫ్ఎస్ సౌకర్యం కల్పించాలని బీమా సౌకర్యం కల్పించాలని అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు బోడ వీరన్న, కార్యదర్శి గుగులోత్ బిక్షపతి,సహకార దర్శి అందె విజయ్,మండల మహిళ ఉపాధ్యక్షులు వెంకటమ్మ, ఉపాధ్యక్షులు మహిళా శైలజ,సహ కారదర్శి వెంకటసోమక్క సభ్యులు రషీద్,మోహన్, కనకయ్య, నరసయ్య, నరసింహ, సమ్మక్క, మాణిక్యం, బిక్షపతి,స్వామి, కవిత, కర్నాటి సాంబయ్య, మట్టి పార్వతి,అనిత,శాంత ప్రసన్న
తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అభిగౌడ్ పరామర్శ,ఆర్థిక సహాయం



**తరంగాలు ప్రతినిధి/జనగామ:**
అడవికేశాపూర్ రత్నాల భాయ్ తండా గ్రామానికి చెందిన బానోతు గణేష్ కుమారుడు 1తరగతి చదువుతున్న బానోత్ వరుణ్ తేజ్ పాఠశాలకి వెళ్లి వస్తూ అదే పాఠశాల బస్సు కింద పడి మరణించగా యూత్ కాంగ్రేస్ జనగామ జిల్లా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ ఇప్పటకైన ప్రైవేట్ పాఠశాలల బస్సులు జాగ్రత్తగా నడిపి పిల్లల ప్రాణాలకి ఎటువంటి హాని జరగకుండా చూసుకోవాలని కోరారు. ఆర్టీవో పాఠశాలల బస్సులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముక్యులు మాజీ ఎమ్.ఎల్.సి నాగపూరి రాజలింగం, కుమారుడు నాగపూరి కిరణ్ కుమార్, జనగామ మండల యువజన కాంగ్రేస్ అభ్యర్థి బాల్నే నరేష్,మాజీ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షపతి, జనగామ మండల ఉపాధ్యక్షులు బన్సీ నాయక్, జనగామ మండల కార్యదర్శి తొట్టె నరేందర్, మాజీ మండల ఉపాధ్యక్షులు గుజ్జుల మధు, సీనియర్ నాయకులు ఉటుకురి సారయ్య,ఎర్రకుంట తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రామవత్ శ్రీకాంత్,బతిని నిఖిల్, బలరాం నాయక్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్, జ్యోతి బాస్, యాసరపు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాంప్రదాయ తీజ్ పండగ వేడుకలు



**తరంగాలు /సంగెం**
విజయన్న యువసేన సంగెం మండల అధ్యక్షులు బాదవత్ రాజన్ ఆధ్వర్యంలో గిరిజనుల సంప్రదాయ వేడుక, గిరిజన యువతులు ఇష్టంగా జరుపుకొనే తీజ్ పండగ ను సంగెం మండలం పల్లరుగూడ బోరింగ్ తండా, పోచమ్మ తండా గ్రామలాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వేడుకల్లో బిజెపి నాయకులతో కలిసి ఉత్సవాలలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రబారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కాళి ప్రసాద్ రావు పాల్గొనడం జరిగింది.గోధుమ విత్తనాలు నారుగా పెంచి, గిరిజన యువతులు తమ కోరిక నెరవేరాలని 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అనంతరం నిమజ్జనం చేసి కుటుంబంతో సరదాగా చేసుకునే బతుకమ్మ పండగ ఇది, తీజ్ పండగ గిరిజనుల సాంస్కృతిక వైభవానికి ప్రతీక.శ్రావణ మాసంలో గిరిజనులు తమ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈ పండగ జరుపుకుంటారు. ఈ సందర్భంగా గిరిజనులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్, జిల్లా కోశాధికారి పగడాల రాజ్ కుమార్ బీజేవైఎం అధ్యక్షులు భరత్ వీర్ ఉపాధ్యక్షులు ధామెర్ల చంద్రమౌళి మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి బీజేవైఎం సంగెం మండల అధ్యక్షులు అవనిగంటి సతీష్ శక్తి కేంద్ర ఇన్చార్జి గోనె ముకుందం పల్లారుగూడ బూత్ అధ్యక్షులు సింగరాపు శ్రీనివాస్ వియన్ఆర్ తండ బూత్ అధ్యక్షులు సారయ్య కాగితాల సాయికుమార్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో ఆయిల్ బాల్స్ వేసిన డిఎం.హెచ్ ఓ భాస్కర్



**పినపాక /తరంగాలు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం ఆగస్టు ఐదో తారీకు నుండి ఆగస్టు 9 తారీకు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం నాలుగవ రోజు స్వచ్ఛదన -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. ఎల్. భాస్కర్ జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి. ఈ సందర్భంగా డా. స్పందన పి.ఓ) మాధవి మున్సిపల్ అధికారులతో కలిసి పాల్వంచ మున్సిపాలిటీలో అయ్యప్ప నగర్ గ్రామంలో ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. కీటక వ్యాదులకు దూరంగా ఉండాలంటే శుభ్రత పరిశుబ్రత పాటించాలని. మురికి నీరు ఉన్న స్థానంలో గంబుసియా పీకు చేపలు ఆయిల్ బాల్స్ వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఆరోగ్య సమితులు ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు అందిస్తున్న సేవలు మందుల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . నిరు నిల్వ ఉన్న కాడ ఆయిల్ బాల్స్ పెట్టడం, నీటి అవుట్లెట్ అందించడం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, గుడిపాడు మెడికల్ ఆఫీసర్ డా. ప్రతాప్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ శాయంపేట హంటర్ రోడ్31 డివిజన్ లో స్వచ్ఛదనం పచ్ఛదనం




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా న్యూ శాయంపేట హంటర్ రోడ్ హనుమకొండ 31 డివిజన్లోని దుర్గాదేవి కాలనీలో డ్రైనేజీ లో చెత్తాచెదారం తీపించి పిచ్చి మొక్కలను తొలగించి పేరుకుపోయిన మురికి నీరు వల్ల ఇలాంటి వ్యాధులు రాకుండా దోమల నివారణకు రసాయనాలు జల్లి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు కూడా ముందుకు వచ్చి మాతో భాగ్య స్వాములు కావాలని డివిజన్ అభివృద్ధికి సహకరించాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు స్వచ్ఛదనం పచ్ఛదనం డివిజన్ ఆఫీసర్ డి ఇ రాజ్ కుమార్,వార్డు ఆఫీసర్ లోకనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్పీలు అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తన గెలుపు కు సహకరించండి

**-నిమ్మల శ్రీను యాదవ్**



**తరంగాలు న్యూస్- నర్సింహులపేట**
మహబూబాబాద్ జిల్లా మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలానికి చెందిన నిమ్మల శ్రీను యాదవ్ పోటీలో ఉండి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు తనకు మద్దతుగా ఉంటారని అశిస్తున్నాని తెలిపారు. గత పది సంవత్సరాలనుండి కాంగ్రెస్ జెండాను తన బుజస్కంధాలపై మోస్తూ పార్టీ కష్టకాలంలోనూ ఇప్పటికీ గ్రంథాలయం, గురుకుల విద్యాలయం, గురించి పోరాటం చేశాడు. జెండాను వదలకుండా నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో రావడానికి మరియు డోర్నకల్ నియోజకవర్గం లోని నర్సింహులపేట మండలం నుంచి ఉమ్మడి వరంగల్ లోను భారీ మెజారిటీ తో గెలుపొందిన ప్రభుత్వం విప్, డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రాంచంద్ర నాయక్ గెలుపు కోసం మండలం నుంచి నిరంతరం కష్టపడి, నేడు నర్సింల పేటమండలం లోని ఎంతో మంది సీనియర్ నాయకుల మన్ననలు పొంది వారి ఆశీర్వాదం తో నేడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండలం నుంచి మండల యూత్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నాననిఅందరూ మీవంతుగా మండలం లోని యూత్ కాంగ్రెస్ గెలుపు కోసం ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

# నిరాదరణకు గురైన దేవాలయాల పునరుద్ధరణకు




**-రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**
**-రాష్ట్ర దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులతో కలసి వరంగల్ కోటలోని గుళ్ళ క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ**
**-దేవాలయాల పునరుద్ధరణకు నిపుణులతో కమిటీ**
**-శంభుని గుడిలో కళ్యాణ మండపం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి**

**వరంగల్ జిల్లా బ్యూరో/ తరంగాలు:**
ఖిలా వరంగల్ లోనిశతాబ్దాల చరిత్రగల నిరాదరణకు గురైన ఆధ్యాత్మికతకు సాక్షులుగా నిలిచే దేవాలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.గురువారం ఆమె రాష్ట్ర దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులతో కలసి వరంగల్ కోటలోని మండలమ్మ గుడి, నేల శంభుని గుడి, త్రికుటాలయాలను పరిశీలించారు. శంభుని గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పరిసరాలను పరిశీలించారు. దేవాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలన్నారు. అనంతరం హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్లో కమిషనర్ హనుమంతరావు, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ వరంగల్ కోట లోని శిథిలావస్థలో ఉన్న గుళ్లను పునరుద్ధరణ చేయుటకు సాధ్యసాధ్యులపై కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ, సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యుల వరంగల్ కోటలోని కాకతీయుల కాలం నాటి గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మేరకు ఖిలా వరంగల్ కోటలోని దేవాలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.కేంద్ర పురావస్తు శాఖకు సంబంధించిన 14 గుళ్ళు, ఒక రాష్ట్ర పురావస్తు శాఖ కు సంబంధించిన దేవాలయం ఉందని అధికారులు తెలిపారు.వరంగల్ కోటలో ఉన్నగుళ్ల ఆనవాళ్లు, ఆధారాలు సేకరించుటకు గాను పురావస్తు, దక్షిణ తెలంగాణకు సంబంధించిన ప్రముఖ చరిత్రకారులు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి దేవాలయాల పునరుద్ధరణ అభివృద్ధి పనులు, ఆయా దేవాలయాలలో నిబంధన మేరకు దేవతమూర్తులను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏ ఎస్ ఐ. డిఈ చంద్రకాంత్, ఏ ఈ కృష్ణ చైతన్య, జే సి ఏ మల్లేశం, రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఇంటెక్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, దేవాదాయ శాఖ సహాయా కమిషనర్ సునీత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం వరంగల్ మహానగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ శైలజ రామయ్య కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లకు ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా వారు మొక్కలను నాటారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం నిర్వహించి వారికి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదాలు అందజేశారు.



# సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలి




**-జాతీయ మాల మహానాడు చైర్మన్ జి .చెన్నయ్య**
**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ లో మాలల మహా ర్యాలీ, ధర్నా.**
**-ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ వ్యతిరేకం**
**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఢిల్లీలో వరుస ధర్నాలు.**

**తరంగాలు /ఢిల్లీ/**
దేశంలోని మనువాద అగ్రకుల పార్టీలన్నీ వారి అధికారాన్ని సుస్థిరంచేసుకునేందుకు,దేశంలోని మెజారిటీ ప్రజలైన ఎస్సీ,ఎస్టీలను విభజించి,వారిని బలహీనపరిచే కుట్రలో భాగమే సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీలను వర్గీకరించి క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న తీర్పు అనీ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ కు క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా గురువారం వందలాదిమంది తో జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగింది,ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ల పై ఇచ్చిన తీర్పు రిజర్వేషన్లకు భంగం కలిగించేలా, ఆర్టికల్ 341 కి విరుద్ధంగా రిజర్వేషన్లలో రాజకీయ ప్రమేయం ఉండేలా రాష్ట్రాలకు అదికారం కల్పించిందని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీసేలా ఉన్నదని చెన్నయ్య ఆరోపించారు. ఎస్సీలలో వర్గీకరణ మళ్లీ సూక్ష్మ వర్గీకరణకు దారితీస్తుందని,కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, కేటాయించినవి ఖర్చు చేయకుండా ఉన్నా, వారినీ ప్రశ్నించకుండా , వారి హక్కుల కొరకు వారు పోరాడకుండా ఉండేందుకే వర్గీకరణ చిచ్చు పెడుతున్నారని ఆయన దుయ్య బట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చొరవతోనే ఈ తీర్పు వెలువడిందని ఈ తీర్పు పై న్యాయపోరాటం చేస్తూనే వర్గీకరణను వ్యతిరేకించే సంఘాలు,పార్టీలతో కలిసి ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు ఈ మహా ధర్నాలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు,గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు, మల్లు శివరామ్, డాక్టర్ మంచ నాగ మల్లేశ్వరి, నన్నేటి పుష్పరాజ్, తాలుక రాజేష్, కొమ్మతోటి పౌలు గోకుల్ కళ్యాణ్, బూర్గుల విజయ భాస్కర్ కరణం కిషన్, రాజు ఉస్తాద్, పిల్లి సుధాకర్, చెరుకు రాంచందర్, తాళ్లపల్లి రవి, మన్నే రంగా, ఆవుల సుదీర్, మన్నే బాబు రావు, దమ్మ నారాయణ జంగా శ్రీను, పొట్ట మధుకర్, లకుమాల మధుబాబు,బుపెల్లి మల్లేష్, ఏనుపోతుల అనిల్, పెర్మల రాజేష్, కుంబాల రాజేష్, డాక్టర్ జనార్ధర్, యాదయ్య, డబ్బా రాములు, కోటేశ్వరరావు, దుర్గా రావు, పిట్టల బాగ్యమ్మ, పట్నం శ్రీకాంత్, శ్రీమతి సృజన, రూపాదేవి, స్వర్ణ లత, తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంకుడు గుంట నిర్మించాలి ,వర్షపు నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాల అభివృద్ధి కి తోడ్పడాలి.

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**





**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీలో నిర్మించినటువంటి రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఇంకుడు గుంట నిర్మాణాన్ని పరిశీలించి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంటను నిర్మించాలని తద్వారా ప్రతి భవనం పై పడినటువంటి వర్షపు నీటి చుక్కను వడిసి పట్టి భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పడాలని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేసినారు. ప్రభుత్వం బిల్లింగ్ లకు గాని ప్రైవేట్ బిల్డింగ్లకు గాని ప్రతి ఒక్కరు వీటిని నిర్మించి భావితరాల భవిష్యత్తుకు బాట వేయాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యానగర్ గ్రామపంచాయతీలో నిర్మించినటువంటి రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ తో పాటుగా కొత్తవరవడి తోటి ఏర్పాటు చేసినటువంటి పిచ్చి గడ్డిని తొలగించు యంత్రాన్ని పరిశీలించారు. ఈ యొక్క విధానం చాలా బాగుందని ఈ యొక్క యంత్రాన్ని అందరూ ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలని తెలియజేసి అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పనస మొక్కను నాటి, ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అందరూ కూడా మొక్కలు నాటే విధంగా ఉత్తేజితం చేసి పర్యావరణ పరిరక్షణ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలియజేసినారు. వీరి వెంట ఇట్టి కార్యక్రమంలో drdo & ACLB విద్యా చందన, చుంచుపల్లి తాసిల్దార్ మరియు విద్యానగర్ ప్రత్యేక అధికారి పానెం కృష్ణ,ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్ , ఎంపీఓ సత్యనారాయణ ఈజీఎస్ ఈసీ పి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది మొదలు వారు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**-నయీమ్ నగర్ బ్రిడ్జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన**



**వరంగల్ జిల్లా బ్యూరో/ తరంగాలు:** నిర్దేశిత గడువులోగా నయీం నగర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. నయీమ్ నగర్ ప్రాంతం లో కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9న బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ఏర్పాటు జరుగుతున్న తరుణం లో నిర్మాణ పనులను ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించిన కమీషనర్ ఇరిగేషన్ అధికారులు సైడ్ వాల్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని నాలా కు చెందిన అన్ని అవుట్ లైన్ పైపులను బ్రిడ్జి కింది వైపున అనుసంధానం చేయాలని బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన వెంటనే డివైడర్లను ఏర్పాటు చేసి సుందరీకరించాలని ఆదేశించిన కమీషనర్ నాలా కు చెందిన ఆక్రమణల సమాచారాన్ని సిటీ ప్లానర్ ను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ రాజయ్య, సిటీ ప్లానర్ శైలజ ఎన్ హెచ్ (జాతీయ రహదారుల) ఈ ఈ మనోహర్ డి ఈ శ్యామ్ మోహన్ రెడ్డి, ఏఈలు దొడ్డి పాటి హరికుమార్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం" పనులను పరిశీలించిన





**-జిల్లా ప్రత్యేక అధికారి విపి గౌతమ్ ఐఏఎస్**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

ఈనెల 5వ తేదీ నుంచి జరుగుతున్న "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమమును పరిశీలించుటకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి వీపీ గౌతమ్ గురువారం భద్రాద్రి కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విద్యానగర్ గ్రామపంచాయతీలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ( వర్షపు నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంత ) ని పరిశీలించారు. ఆ యొక్క ఇంకుడు గుంతని ఏ విధంగా తయారు చేశారు , దానికి పట్టిన వరలెన్నీ, నీరు ఎలా ఇంకుతుంది అనే విషయాలని క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రుద్రంపూర్ గ్రామపంచాయతీలోని హైస్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి మెడిసినల్ ప్లాంట్స్, టాల్ ప్లాంట్స్, స్కూల్ గార్డెన్, కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కల విశిష్టతను జిల్లా కలెక్టర్ ను గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసి అభినందించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పశు సంతతి నియంత్రణ కేంద్రం (యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ) సందర్శించి అక్కడ తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 27వ వార్డులోని ప్రగతి మైదానంలో మొక్కలు నాటారు. అనంతరం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమం అనంతరం కూడా గ్రామాలు పట్టణాలలో అదే ఉత్సాహంతో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన , జిల్లా పంచాయతీ అధికారి వి చంద్రమౌళి, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రమణ రావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ మరియు ఎంపీడీవో చుంచుపల్లి విడివి అశోక్ కుమార్ , మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సంజీవరెడ్డి, సత్యనారాయణ , నరేందర్ నాని, రమేష్ మొదలగువారు మరియు ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఏపిఎం రామకృష్ణ , ఈజీఎస్ ఈసి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత మహిళ సునీత పై పోలీసుల దాడి కి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

**-బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు డిమాండ్**



**తరంగాలు /సంగెం**

పరకాల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మహిళ సునీతపై జరిగిన దాడిని నిరసిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని పరకాల అమరధామంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమం పరకాల పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవళి ఆధ్వర్యంలో జరుగగా దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేద్కర్, రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ సునీత పై జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండించారు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నియంతృత్వ పాలనలో ఉన్నామా అని అన్నారు ఈ రోజులలో పోలీసు స్టేషన్ ల లోకి వెళ్తే న్యాయం జరుగుతుందా లేదా మన మీదే దాడి జరుగుతుందా అనే అనుమానంలో ప్రజలందరూ కూడా బ్రతుకుతున్నారు అని విమర్శించారు ఈసందర్భంగా దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి అదే విధంగా ఈ ఘటన కు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాధ్యత వహించాలి కేవలం సస్పెండ్ చేసి, అటాచ్ చేస్తే భాధిత మహిళకు న్యాయం చేసినట్టు కాదు. భాధితురాలు ఎస్సీ కాబట్టి అతని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. మహిళా యొక్క ఆత్మగౌరవం కి భంగం కలిగించి అవమాన పరిచి చిత్రహింస లు పెట్టాడు కాబట్టి ఆయన పై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలి బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి ఓ పోలీస్ అధికారి భాధిత మహిళను హింసిస్తే మరో పోలీస్ అధికారి ఎంక్వరీ చేయడం వలన పరదర్శకత లోపిస్తుంది కాబట్టి నిస్పాక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి చే విచారణ జరపాలి అని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని శనిగరపు రాజు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శనిగరపు రజినీకాంత్, వినయ్,మోరే వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీట్స్,సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి

**-కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సస్పెక్ట్స్ మరియు రౌడీషీటర్స్ కు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్లో డిఎస్పీ రెహమాన్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించే లక్ష్యంతో,ప్రజా శాంతికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్స్ మరియు రౌడీషీటర్స్ కు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్స్,సస్పెక్ట్స్ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు ప్రవర్తిస్తూ,ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రవర్తన మార్చుకోకుండా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడీయాక్టులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. నియమ నిబంధనలను పాటిస్తూ సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్నతాధికారుల షీట్స్ ను తొలగించే విధంగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రకాళీ దేవస్థానంలో ప్రత్యేకపూజలు

**-ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్,కమీషనర్ మంత్రిప్రగడ హనుమంతరావు**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమీషనర్ మంత్రిప్రగడ హనుమంతరావు, ఐ.ఏ.ఎస్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈ. ఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కదంభం, మామాడి,మారేడు చెట్లను నాటారు. అనంతరం గోశాలలో గోవులకు గోగ్రాసం పెట్టి ఆదిశంకరాచార్యులను,వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రిన్సపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమీషనర్ హనుమంతరావు,కలెక్టర్ సత్యశారదా దేవిలకు ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యవంలో వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లీ నాయగం,డి.ఎఫ్.ఓ కిషన్ జాదవ్,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,దేవాదాఅయ శాఖ ఈ.ఈ దుర్గాప్రసాద్, ఉపకమీషనర్ టి. శ్రీకారంతా రావు, డి.ఈ. ఈ రమేష్, సహాయ కమీషనర్ రామల సునీత, కుడా పి.ఓ అజిత్ రెడ్డి, ఈ.ఈ భీంరావు, ఇంటాక్ కన్వీనర్ ప్రొ? పాండురంగా రావు, పర్యవేక్షకులు గౌరీశంకర్, విజయ్కుమార్,సిబ్బంది తదితరులున్నారు.

# కర్నాటి గోవిందమ్మకు ఘన నివాళి

**-నల్లమోతు భాస్కర్ రావు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల గ్రామానికి చెందిన కర్నాటి గోవిందమ్మ దశదిన కర్మలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమల వేసి నివాళి అర్పించారు. భాస్కర్ రావు వెంట దామరచర్ల మండలం మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితా హాతిరాం నాయక్, మాజీ ఎంపీటీసీలు బాలలక్ష్మీ సత్యనారాయణ, సోము సైదిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కందుల నాగిరెడ్డి, కొండారపు నాగేశ్వరరావు, కొండారపు శ్రీనివాస్, హామీద్ షేక్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి ఇంకుడు గుంతలు తీసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.. గ్రామ అధికారులు , సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి.. ఇంకుడు గుంతలు తీశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంత ప్రాధాన్యమో మన భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ఉండేందుకు ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం కూడా చాలా ముఖ్యం అని అన్నారు.. ప్రతిఒక్కరూ తమ ఇంట్లో మొక్కలు నాటడంతో పాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు.. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విష రోగాల వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు అన్నారు .. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించే బాధ్యత మీరు కూడా తీసుకోవాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా "స్వచ్ఛదనం పచ్చదనం"







**-రాష్ట్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి,జిల్లా ప్రత్యేక అధికారి ఎం హరిత..**

**వరంగల్ జిల్లా బ్యూరో/ తరంగాలు:**

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగ్యస్వాములు కావాలని వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి, ఎం హరిత అన్నారు. గురువారం స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఎం హరిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వనమహొత్సవంలో వరంగల్ జిల్లా గీసుకొండ మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో, మచ్చాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక అధికారి హరిత, జిల్లా కలెక్టర్ లు గ్రామస్తులతో పచ్చదనం స్వచ్ఛదనంలో చేసిన పరిశుభ్రత కార్యక్రమాలపై ముచ్చటించారు. ప్రత్యేక అధికారి హరిత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులపాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు ప్రజలు సమష్టిగా బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే సమర్ధవంతంగా పారిశుద్ధత నిర్వహణ జరగాలని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. మానవాళికి చెట్లు ఎంతో అవసరమని గ్రామాలు, అటవీ ప్రాంతాలు పచ్చదనంతో కళకళలాడేలా మొక్కలను నాటి వాటిని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నీరు నిల్వ ఉండకుండా దోమల నివారణకు చర్యలు తీసుకొని పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు నిత్యం పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, ఏపీ డి రేణుక, మండల స్పెషల్ అధికారి సురేష్, తాసిల్దార్ రియాజోద్దీన్, ఎంపీడీవో కమలాకర్, ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్








**-వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ.జోనా**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ ఇ.జోనా తెలిపారు. గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ మరియు టేమోపాస్ రసాయన మందు సిబ్బంది తో పిచికారి చేయించడం తో పాటు 3,9వ వార్డులలో ఆశ వర్కర్లు ఇంటింటికి పివర్ సర్వే నిర్వహించి, సమస్యలు ఉన్న వారికి ముందులు పంపిణీ చేశారు. అదేవిధంగా విధి కుక్కల బారిన పడకుండా జాగ్రత్తలపై కమిషనర్ సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇ .జోనా మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వానలతో కొన్ని ప్రదేశాలలో నీరు చేరిందని,దీంతో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. వాటి నివారణకు ఆయిల్ బాల్స్ వేయడంతో లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, మంచాల రామకృష్ణ మేనేజర్ కిరణ్, వార్డు అధికారులు కాసర్ల అయిలయ్య, నాగమణి,ఆశ వర్కరులు,అంగన్ వాడి టీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

**-మారం శ్రీనివాస్**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**

తేది. 09 ఆగస్టు 24 శుక్రవారం నాడు మిర్యాలగూడ మండలం, ఉట్లపల్లి సబ్ స్టేషన్ కు వెళ్ళు , 33 కె.వి లైన్ నందు మరమ్మతు పనులు చేయుచున్నందున, యాదగిరిపల్లి విలేజ్ , ఇండస్ట్రియల్ ఫీడర్ 3 ఏరియాలలో మరియు ఉట్లపల్లీ, కాల్వ పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9.000 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును కావున దయచేసి ఆయా గ్రామాల గృహ వాణిజ్య వ్యవసాయ పరిశ్రమ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము ఇట్లు ఏఈ అమర్ సింగ్ మిర్యాలగూడ రూరల్

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతి పత్రం అందజేత

**-కల్లూరు మండలం పడమట లోకవరం మత్స్యకారులు**

**-మంత్రి తుమ్మల నీ కలిసిన లోకవరము చేపల సొసైటీ నాయకులు.**

**-దొంగ సభ్యతలను రద్దు చేసి మాకు న్యాయం చేయండి లోకవారం చేపల సొసైటీ నాయకులూ.**




**తరంగాలు/కల్లూరు/**

కల్లూరు మండలం పడమట లోకవరం లో మత్స్యకారులు మరియు ఇతర సభ్యుల మధ్య ఉన్న అక్రమ సభ్యతలు మత్స్యకారుల సొసైటీలో సంఘానికి చెందినవారు మాకు సభ్యత్వం ఉన్నదంటే మాకు సభ్యత్వం ఉన్నది .మా వారికే ఉండాలి మేమే అసలైన వాళ్లమని తెలియజేస్తూ దొడ్డిదారిన అక్రమంగా మా పడమట లోకవరం చెరువులో మిగతా కులాల వారికి సభ్యత్వం కల్పించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా చేపల చెరువులో ముదిరాజులమైన మాకు సభ్యత్వాన్ని కల్పించాలి, అదేవిధంగా సొసైటీలో హక్కులను కూడా మాకు ఉండే విధంగా కల్పించాలి, ఏదైతే అక్రమంగా 33 మందిని మా సొసైటీలో చేర్చారు దానిని రద్దు చేసి చేపలపై ఆధారపడి బతుకుతున్న మా ముదిరాజులను , మా ముదిరాజ్ కుటుంబాల కు మాకు సభ్యత్వాలు కల్పించి, మాకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల ను కలసి ,33, సభ్యత్వం రద్దు చేసి మాకు నయ్యం చేయాలి అని వారు మంత్రి నీ కోరినరు కాబట్టి ఇకనైనా మేల్కొని పడమట లోకవరం లో ఉన్న చెరువులో ఇతరులకు సభ్యత్వం ఇవ్వ కుండా మాకు సభ్యత్వాన్ని కల్పించి, పూర్తి హక్కును కూడా మాకు కల్పించాలి మా సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు సొసైటీ సభ్యులు అందరూ ఈరోజు మంత్రి నీ కలసి ముదిరాజ్ సంఘం వారి యొక్క వేదనని తుమ్మల కి వినతి పత్రం ఇచ్చి వారి యొక్క బాధలను తెలియజేసినారు. ఇప్పటికైనా మా సంఘంలో మా సొసైటీలో ఇతర వర్గాలతో ఇబ్బందులు పెట్టకుండా మా యొక్క ముదిరాజ్ సంఘానికి న్యాయం చేయాలని సంఘ ఆ నాయకులు మరియు సభ్యులు మంత్రి కి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పడమట లోకవరం సొసైటీ అధ్యక్షులు కోలా కృష్ణయ్య నూకపోతుల కోటేశ్వరరావు కార్యదర్శి, కాశీపోయిన పుల్లయ్య, తెలకపల్లి భీముడు, పర్వత రవి, శీలం రాంబాబు, కోళ్ల నరసింహారావు, తెల్ల సీతయ్య, బొడ్డు రాములు, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య కుమారుడి నిర్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో నిడమనూరు గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య కుమారుడు శ్రీహర్ష నిర్యాణం వారి నివాసం వద్ద గురువారం నిర్వహించారు. శ్రీహర్ష నిర్యాణంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహర్ష చిత్రపటానికి ఆయన శ్రద్ధాంజలి ఘటించి పూలమాలవేసి నివాళి అర్పించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, పూనాటి లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, వింజం శ్రీధర్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, అంజయ్య, హామీద్ షేక్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**